జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 15,డిసెంబర్,2024

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి.

## సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతూ వినోద్ నాయక్ డిమాండ్.



దామరచర్ల మండలం.
డిసెంబర్14.(జనసముద్రం న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి మాలోతూ వినోద్ నాయక్ డిమాండ్ చేశారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటుచేసి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో నిరుపేదలు ఎదురు చూస్తున్నారని వారు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు,ప్రభుత్వం ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇండ్ల దగ్గరే ఉండి అధికారులు ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్నారని సర్వే చేసే టీం లను ఎక్కువ మందిని ఉపయోగించుకొని ప్రభుత్వం సర్వేలను నిజమైన అర్హులకు గుర్తించి ఇల్లు ఇవ్వాలని అన్నారు,గత 10 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డులు లేని వారు చాలా మంది ఉన్నారని కుటుంబంలో ఉన్న వ్యక్తుల ఆధార్ కార్డులను ఆధారం చేసుకుని సర్వేలు నిర్వహించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎర్ర నాయక్,కోటిరెడ్డి,దయానంద్,ఖాజా మొహిద్దిన్, సుభాని,వెంకట్ రెడ్డి,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రిభువనగిరిజిల్లా,
భువనగిరినియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,డిసెంబర్.14,
భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ -2 పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు.పరీక్ష సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింప చేయాలి.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14
మానుకోట డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘంఆధ్వర్యంలోసంఘీభావంతెలియజేయడంజరిగింది .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షులు లునావత్ మాంజి మొదలగు వారు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టిపిఎల్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ ప్రారంభం.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక మూడు కోట్ల సెంటర్ దారిలో టీ పీఎల్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ ప్రారంబించిన సీనియర్ రాజకీయ నేత నాతి కృష్ణ ఈ సందర్భంగా ఎలెక్ట్రానిక్స్ షోరూం మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ మరియు వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా టీ పీఎల్ ఎలెక్ట్రానిక్స్ షో రూం మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ టీ పీఎల్ ఎలక్ట్రానిక్స్ మహబూబాబాద్ జిల్లా ప్రజలకు చక్కటి సర్వీస్ &సేల్స్ ఇచ్చి అందరికీ సుపరిచితమే నని ఇంతకాలం కేవలం ఎల్ ఈడీ ఎల్సీడీ లను అందించిన మా సంస్థ ఇప్పుడు వాటర్ ప్యూరిఫైయర్, ఫ్రిడ్జ్,వాషింగ్ మెషిన్,సౌండ్ బాక్స్ లు,ఇన్వర్టర్ లు,ఇంకా వ్యవసాయ యంత్ర పరికరాలను సైతం తమ షోరూం లోకి అందుబాటులోకి మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని సరసమైన ధరలలో అందిస్తున్నామని,తమ సేవలను గుర్తించి సహకరిస్తున్న మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇకముందు కూడా తమ నాణ్యమైన ఎలెక్ట్రానిక్స్ ఐటమ్స్ తో, ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండే మా అనుభవం కలిగిన టెక్నిషియన్స్ తో తమ సేవలు విస్తృత పరుస్తున్నామని అందరూ సహకరించాలని కోరారు.
కార్యక్రమంలో టెక్నిషియన్స్ విజయ్,ప్రశాంత్, రాజమల్లు,నరేష్,అనిల్,యాకన్న,వర్షిత్,ఆదర్శ్, సంహిత్ తదితరులు పాల్గొన్నారు.

## బర్ల బాల నారసయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి

## ఆర్థిక సాయం. అందించిన తీన్మార్ మల్లన్న



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
బోనగిరి మండలంలోనిరేణికుంట గ్రామంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించారు రేణికుంట గ్రామంలో 13 రోజుల క్రితం మరణించిన బర్ల బాల నర్సయ్య గారి కుటుంబాన్ని పరామర్శించారు రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందడం జరిగింది 15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది ఇప్పుడు బాల నర్సయ్య మృతితో వారి పిల్లలు అనాధలుగా మారారు బాలనర్సయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు కూతురు నికిషా కొడుకు సాత్విక్ వారికి ఇప్పుడు తల్లి తండ్రి ఇద్దరు లేరు వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి ఆ పిల్లలది వారిని చూసి చలించిన తీన్మార్ మల్లన్న గారు తక్షణసాయంగా 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఆ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఆయన వెంట తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుద్ధుల సునీత,ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్,రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు,బొద్దుల నగేష్,ఇంజ నరేష్,జెల్ల కిషోర్ గౌడ్,ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు.. అదే కాంగ్రెస్ నినాదం

- 9వ. వార్డులో ఇంటింటి సర్వే.
- శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 14
మహబూబాబాద్ పట్టణ పరిధిలో 9వ. వార్డు పరిధి, బీసీ కాలనీ, శనిగపురం. ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇళ్ళు.. అదే కాంగ్రెస్ నినాదం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిసి నేత శంతన్ రామరాజు అన్నారు. శనివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించారు. మెప్మా రీసోర్స్ ప్రతినిధి పత్తిపాక శైలజ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యురాలు రామరాజు మేనకలతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు.
ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం బడుగు బలహీనవర్గాల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపిస్తోందన్నారు. గత పదేళ్ళలో అన్యాయానికి, దోపిడికి గురై నిరాశా నిస్పృహలతో ఉన్న తెలంగాణ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకొని ఆరు గ్యారంటీలతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ సారధ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.
నూరు గజాల జాగ ఉన్న ప్రతి పేదోడూ ఈ పథకానికి అర్హుడే అని అన్నారు. కాబట్టి ఈ వారం రోజులు ప్రజలంతా తమతమ వివరాలను సేకరించేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ రాజ్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటా సౌభాగ్యంతో తెలంగాణ సబ్బండవర్గాలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. పదేళ్ళలో గత ప్రభుత్వం చెయ్యలేని అభివృద్ధి పనులు సంవత్సరంలోనే చేసి చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీతోనే ఉంటారని ఆకాంక్షించారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సైతం ప్రభుత్వ పథకాల అమలును గడపగడపకూ చేరవేయ్యాలని పిలుపునిచ్చారు.
ఇంకా ఈ కార్యక్రమంలో షఫీ, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే బీసీ హాస్టల్ కామన్ అండ్ డైట్ ప్రారంభోత్సవం








జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారం లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం. ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి ఎస్ ఎన్.వి ప్రసాద్ ఐఎఫ్ఎస్ పాల్గొన్నారు అలాగే ఎస్ ఓ ఈ కన్వీనర్ ప్రిన్సిపల్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్ మరియు జిల్లా డి ఆర్ డి ఓ సర్ఫ్ జిల్లాఅధికారి శ్రీనివాస్ మరియు జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలోని కాస్మోటిక్ చార్జీలను 17 సంవత్సరాల తర్వాత పెంచింది కొత్త డైట్ మెనూ ఆవిష్కరించారు అలాగే విద్యార్థులతోనూ విద్యార్థుల తల్లిదండ్రులతోనూ భోజనం చేసి వంటశాల బియ్యం ప్రొవిజన్స్ నుతనిఖీ చేశారు పిల్లలు తల్లిదండ్రుల కలిపి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పెద్దన్నగా మారిన సీఎం రేవంత్..!

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్,(బిజెఆర్)








జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జీలు పెంచడం అభినందనీయమని బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. శనివారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని పోస్ట్ మెట్రిక్ బాలుర ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ హుస్సేనబాద్ లో జరిగిన డైట్ మెనూ షీట్ ప్రారంభోత్సవంలో వారు పాల్గొని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల సంక్షేమ వసతి గృహాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ మెనూ షీట్ ను 40 శాతం చార్జీలు పెంచి నిరుపేద విద్యార్థులకు నేడు పెద్దన్నగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదిగారని, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. 2017 నుంచి ఇప్పటివరకు విద్యార్థుల కాస్మెటిక్, డైట్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని, విద్యార్థులకు కాస్మెటిక్, మెస్ ఛార్జీలు పెంచడంతో ఎస్సీ సంఘం నుండి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాలు, అన్ని వసతి గృహాలకు డైట్, కాస్మొటిక్ ఛార్జీల పెంపుతో పాటు వెంటనే మెనూ అమలు అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించే విధంగా అన్ని వసతి గృహాల్లో సక్రమంగా అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో విద్యార్థులకు మంచి ఆహారం అందించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ కు స్పెషల్ ఆఫీసర్ డి ఎం హెచ్ఓ మనోహర్, హెచ్ డబ్ల్యు ఓ ఆనంద్,మెడికల్ ఆఫీసర్ నిరోషా,పిట్టల బాలరాజ్,సిరుపంగ శివలింగం,గ్యాస్‌చిన్న,డాకూరిప్రకాష్, శిరీష,ధనలక్ష్మి ఏఎన్ఎం,హాస్టల్ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ చార్జీలు పెంచామంటూ సంక్షేమ హాస్టళ్లలో భోజనం చేసిన

## ప్రజా ప్రతినిధులు స్పెషల్ ఆఫీసర్లకు విద్యార్థుల సమస్యలు పట్టవా..

- ప్రభుత్వం స్పందించి వెంటనే మెస్ బకాయిలను విడుదల చేయాలి..
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్..



దామరచర్ల మండలం.
డిసెంబర్ 14.(జనసముద్రం న్యూస్):
ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్ లలో గురుకులాలలో అలాగే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో బకాయి ఉన్న మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్ చేశారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మెస్ చార్జీలు పెంచామంటూ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే గురుకులాలలో పాఠశాలలలో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులతో భోజనాలు చేసిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థుల మెస్ చార్జీలను విడుదల చేయించడంలో విఫలమయ్యారన్నారు,పేద మధ్యతరగతి విద్యార్థుల మెస్ చార్జీలు పెంచామంటూ పండగ చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సంక్షేమ హాస్టల్ లలో మీరు తిన్న భోజనం కూడా వసతి గృహ అధికారులు అప్పులు తీసుకొచ్చి పెట్టినదే అన్న సంగతి మర్చిపోకుండా గుర్తుంచుకొని రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిదృష్టికి తీసుకెళ్లాలని అన్నారు,గత మార్చి నుండి ప్రస్తుత డిసెంబర్ వరకు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు కడుపునిండా భోజనం ఏ విధంగా చేస్తారో సమాధానం చెప్పాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు,అలాగే గురుకులాల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని విద్యార్థులు చలికి వణుకుతుంటే దుప్పట్లు కూడా ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూ ప్రతిరోజు అమలయ్యే విధంగా చూడాలని దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న రీతిలో వసతి గృహాల్లో అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు,అలాగే గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ మరియు గురుకురాలకు తక్షణమే సొంత భవనాలు కేటాయించాలని విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,అలాగే ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచకుండా పది రూపాయల లోపు ఒక పూట భోజనం ఏ విధంగా సాధ్యపడుతుందో సమాధానం చెప్పాలని ప్రస్తుత విద్యా సంవత్సరం పరీక్షల సమయం దగ్గరకు వస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే ప్రత్యేకంగా ప్రభుత్వం వారిపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు,సంక్షేమ హాస్టల్ లకు గురుకులాలు కస్తూర్బా బాలికల పాఠశాలలకు అందించే పాలు,గుడ్లు,పండ్లు,చికెన్ టెండర్ల ద్వారా వస్తున్న నేపథ్యంలో పాడైపోయిన కుళ్లిపోయిన కూరగాయలు తీసుకొచ్చి విద్యార్థుల అనారోగ్యానికి కారణమవుతున్నారని తక్షణమే టెండర్ల పైన జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణలు జరిపి నాణ్యమైన సరుకులు అందించే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి మెస్ చార్జీలను విడుదల చేసి విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని అలాగే సంక్షేమ హాస్టల్ లలో భోజనం చేసిన ప్రజా ప్రతినిధులు ఇట్టి సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని అన్నారు,విద్యార్థుల సమస్యలను తీర్చకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు రాస్తారోకోలకు పిలుపునిస్తామని అన్నారు.